## పొంగిపొర్లుతున్న వనదుర్గ ప్రాజెక్టు

**పాపన్నపేట, జులై 6, ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వనదుర్గ ప్రాజెక్టు నిండుకుండలా మారి పొంగిపొర్లుతోంది. ఎండా కాలంలో ఎండలు మండి పోవడంతో భూగర్భజలాలు అడుగంటిపోవడంతో రైతులు దిగాలు చెందారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో ప్రాజెక్టు పొంగి పొర్లుతోంది. ప్రాజెక్టు నిండిపోవడంతో ఈ ప్రాంత రైతన్నలు (ఫతేనగర్, మహబూబ్‌నగర్ కాల్వల కింద,పాపన్నపేట, కొల్చారం, మెదక్, హవేలీ ఘనాపూర్ మండలాల పరిధిలోని గ్రామాలు) వరి నాట్లు వేసుకునేందుకు (22వేల ఎకరాల్లో) అనుకూలంగా ఉండటంతో రైతులు నాట్ల పనుల్లో నిమగ్నమయ్యే అవకాశాలు కానవస్తున్నాయి.



పొంగిపొర్లుతున్న ఘనపూర్ ఆనకట్ట (వనదుర్గ ప్రాజెక్టు) దృశ్యం

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## వనదుర్గమ్మ హుండీ ఆదాయం రూ.35 లక్షలు

**పాపన్నపేట, జులై 6, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ హుండీని శుక్రవారం లెక్కించగా 35లక్షల 24వేల 402 రూపాయలను భక్తులు సమర్పించుకున్నట్లు దేవాదాయ, ధర్మాదాయ శాఖ సుపరిండెంట్ శివరాజ్, ఇన్స్‌పెక్టర్ రంగారావు, ఆలయ ఇఓ సార శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. ఆలయ ఆవరణలోని గోకుల్ షెడ్‌లో శ్రీ భ్రమరాంబికా సేవ సమితి ఆధ్వర్యంలో 64 రోజుల హుండీని లెక్కించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు చేరుకుని అమ్మవారికి తమ మొక్కుబడిలో భాగంగా నగదుతో పాటు బంగారం, వెండి వస్తువులను సమర్పించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భక్తులు సమర్పించిన హుండీ మొత్తాన్ని లెక్కించి దేశాదాయ ధర్మాదాయ శాఖకు అందచేసినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో భ్రమరాంబిక రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యురాలు సునితారెడ్డి, సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రతాప్‌రెడ్డి, రవి,, నర్సింలు, యాదగిరి, మహేష్, నరేష్, సూర్య శ్రీనివాస్, శ్రీనివాస్ శర్మ, శంకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక వ్యాపారులకు నోటీసులు

### చర్యలు తీసుకోవాలని జేసి ఆదేశాలు

**రామాయంపేట, జులై 6, ప్రభాతవార్త:** రామాయంపేటలో ఆగని ఇసుక అక్రమ దందా అనే శీర్షికన వార్త దినపత్రికలో గురువారం ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. రెవెన్యూ అధికారులు,ఆర్ఐ రాజు ఆధ్వర్యంలో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక వ్యాపారం చేస్తున్న యజమానులకు నోటీసులు జారీ చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ మన్నర్ తెలిపారు. జెసి ఆదేశాల మేరకు చట్టపరంగా ఇసుక వ్యాపారులపై తదిపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక వ్యాపారం చేయడం చట్టపంగా నేరమని ఆయన తెలిపారు.

**వార్త ప్రభావం**

# గ్రామ పంచాయతీ డిమాండ్లు పరిష్కరించాలని

# కార్మికులు నిరవధిక సమ్మె



సిద్దిపేటలో పంచాయతీ కార్మికులకు సంఘీభావం ప్రకటించి మాట్లాడుతున్న లక్ష్మణ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గ్రామ పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించడంతో పాటు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఎసి(సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం నిరవధిక సమ్మెకు దిగారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను విరమించే ప్రసక్తిలేదని కార్మికులు తెలిపారు. జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికులు మండల కేంద్రాలలోని ఎంపిడిఓ కార్యాలయాల ఎదుట నిరవధిక సమ్మెకు దిగారు. దీంతో గ్రామంలో పారిశుద్ధ్య పనులకు అటంకం కలుగుతుంది. గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు కార్మిక, ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు.

### సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

### ఎఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్

తెలంగాణ రాష్ట్ర సాధనలో గ్రామ పంచాయతీ కార్మికులు అలుపెరగని పోరాటం చేశారని ఎఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట చేపట్టిన గ్రామ పం చాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు అయన గురువారం సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. గత 9 యేండ్ల నుంచి గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వం శ్రమ దోపిడికి గురి చేస్తుందన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మికులను వెట్టి చాకిరికి గురిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. 8 గంటల పని దినాలు అమలు చేయాలన్నారు. కార్మికులపై వేధింపులు, అక్రమంగా తొలగింపు వెంటనే అపాలన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట అర్బన్, రూరల్ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

### మండల కేంద్రమై కొల్చారంలో..

**కొల్చారం, జులై6 ప్రభాతవార్త:** సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రమై కొల్చారం గ్రామంలోని మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన బస్టాండ్ ఆవరణలో గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాల పెంపు, పర్మినెంట్ చేయాలని, కారాబార్ బిల్ కలెక్టర్లను పంచాయితీ సహాయ కారనయదర్శులుగా నియమించాలని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను కొన్ని డిమాండ్‌లతో నిర్వహిస్తున్నా రు.ఈ సమ్మెలో ముఖ్య అతిథిగా సీఐటీయా నాయకురాలు నర్సమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ్బందని పర్మినింట్ చేయాలని, పీఆర్సీలో నిర్ణయించిన మినిమం 19 వేల వేతనం చెల్లించాలని, ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్లీపర్ల వేతనం 15,600 పెంపుకు, పంపు ఆపరేటర్లకు, ఎలక్రిషన్లకు, డ్రైవర్లకు, కారోబార్ బిల్ కలెక్టర్లకు 19,500 వేతనం నిర్ణయించాలని, ప్రమాదం జరిగి మరణించిన కార్మికుని కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే చెల్లించాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. గ్రామ పంచాయితీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలు చేయాలని, జీవో 51ను సవరించాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఆదివారాలు, పండుగ సెలువలు, జాతీయ సెలవులు అమలు చేయాలన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల కార్మిక సంఘం సీఐటీయూ జేఏసీ కొల్చారం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి, యూనియన్ గౌరవ అధ్యక్షులు నర్సమ్మ, క్రరె హరి, జయ, బాలు, కృష్ణ, దాసు, చింత శ్రీహరి, ప్రభాకర్, కరుణాకర్, దుర్గయ్య, మల్లేష్ పాల్గొన్నారు.



సమ్మెలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకురాలు నర్సమ్మ

## రహదారి నిర్మాణంలో ఇళ్లు కోల్పోతున్న వివరాలను సేకరించాలి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మెదక్-ఎల్కతుర్తి నాలుగు వరసల రహదారి నిర్మాణంలో భాగంగా కోల్పోతున్న నిర్మాణాల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ అయన అర్‌అండ్‌బి, నేషనల్ హైవే అథారిటి అధికారులతో సమావేశం నిర్వహించి మెదక్-ఎల్కతుర్తి నాలుగు వరసల రహదారి నిర్మాణంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా రవాణా వ్యవస్థను మెరుగు పరిచే ందుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా చేపట్టిన మెదక్-ఎల్కతుర్తి నాలుగు వరసల నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. రహదారి గ్రామాల మీదుగా వెళ్లినప్పుడు రహదారిని అనుకొని ఉన్న ఇండ్లు ఇతర నిర్మాణాలను ప్రజలు కోల్పోతున్నారని తెలిపారు. కోల్పోతున్న ఇండ్లు, ఇతర నిర్మాణాల వివరాలను అర్‌అండ్‌బి, నేషనల్ హైవే అథారిటీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోతున్న నిర్మాణాల వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి అందజేయాలన్నారు. సమావేశంలో అధికారులు రాము, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## తుక్కాపూర్ వాసుల సమస్యలు పరిష్కరించకుంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం : ఎమ్మెల్యే



తుక్కాపూర్ గ్రామస్తులతో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**సిద్దిపేట రూరల్, జులై 6, ప్రభాతవార్త:** తొగుట మండల పరిధిలోని మల్లన్నసాగర్ ప్రాజెక్టులో నీళ్ల నింపడంతో తుక్కాపూర్ గ్రామంలో మరుగుదొడ్లు, బావుల్లో, ఇండ్లలోకి నీరు ఉబికి పైకి వస్తున్నాయని దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. తుక్కాపూర్‌లో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం అయన గ్రామస్తులతో కలిసి కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌ను కలిసి సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తుక్కాపూర్‌లో ఇటీవల అర్ధరాత్రి డంపింగ్ యార్డు, స్మశాన వాటికను అక్రమంగా కూల్చివేయడం జరిగిందని కలెక్టర్‌కు విన్నవించినట్లు తెలిపారు. తుక్కాపూర్ నుంచి రాజీవ్ రహదారికి వెళ్లే మార్గంలో సబ్ స్టేషన్ నిర్మాణం వలన రాకపోకలకు ఇబ్బందులు వస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో డంపింగ్ యార్డు, స్మశాన వాటిక కోసం వేరే చోట స్థలాన్ని చూపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే సబ్ స్టేషన్ నిర్మాణంతో మూసివేసిన రోడ్డుకు ప్రత్నామ్నాయంగా మరో దారిని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపినట్లు తెలిపారు. మల్లన్నసాగర్ నిండడంతో గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల దృష్ట్యా గ్రామస్తులకు వేరే చోట ఇంటి స్థలాలను కేటాయించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. తుక్కాపూర్ గ్రామస్తులకు ఇంటి స్థలాలు కేటాయించడంలో పది రోజుల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే గ్రామస్తులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. అయన వెంట బిజెపి నాయకులు విభీషణ్‌రెడ్డి, చంద్రం ఉన్నారు.

## మంత్రి కేటిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే కెఎంఆర్

**జహీరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావును జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు (కెఎంఆర్) శుక్రవారం హైద్రాబాద్‌లోని ప్రగతి భవన్‌లో వినతి చేశారు. అభివృద్ధి పనులకై చేసిన వినతికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని, పార్టీ అండగా ఉంటుందని తనకు మంత్రి కేటీఆర్ భుజం తట్టి భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పేర్కొన్నారు.



మంత్రి కేటీఆర్‌కు సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న సిపి శ్వేతరెడ్డి

## రెచ్చగొట్టే పోస్టులు చేస్తే చర్యలు తప్పవు

### -గజ్వేల్ పట్టణంలో మరో ఆరుగురు అరెస్ట్.. కొనసాగుతున్న దర్యాప్తు : సిపి

**గజ్వేల్, జులై 6 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని పిడిచెడ్ రోడ్డులో గల ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద ఓ ముస్లీం యువకుడు మూత్ర విసర్జన చేయగా హిందూ, ముస్లీంల మధ్య జరిగిన సంఘటనలో మరో ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేతరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో జరిగిన సంఘటన విషయంలో పాల్గొన్న వారం దరిపై ఎనిమిది కేసులు నమోదు చేయడం జరిగిందని, నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నమోదైన కేసులపై పరిశోధన కొనసాగించి త్వరలో మరికొంత మంది నిందితులను అరెస్ట్ చేస్తామని పేర్కొన్నారు. బుధవారం రాత్రి ముట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన దేవుళ్ళపల్లి మనోహర్‌యాదవ్, బెజుగామ గ్రామానికి చెందిన కైలాస శ్రీకాంత్, టెంకంపేట గ్రామానికి చెందిన అంతన్నగారి గణేష్, గజ్వేల్ పట్టణానికి చెందిన గంగిశెట్టి రవీందర్, సుంకరి బాల్‌కుమార్, పిట్ల కుమార్‌లను అరెస్ట్ చేసి గురువారం జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. పట్టణంలో జరిగిన సంఘటనపై సోషల్ మీడియా వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్ తదితర వాటిల్లో స్టేటస్‌లు, రీల్స్ పెట్టి ప్రచారం చేస్తున్నారని ఇలా చేసినట్లయితే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గజ్వేల్ పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొన్నదని, ఎవరైనా విఘాతం కలిగించే ప్రచారం చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ఎవరూ పుకార్లను నమ్మవద్దని సూచించారు. సమావేశంలో ఏసిపి మడత రమేష్ పాల్గొన్నారు.

### కేసులలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పరిశోధన చేస్తున్నాం

**గజ్వేల్, జులై 6 (ప్రభాతవార్త):** రెండు మూడు రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో జరిగిన సంఘటన విషయంలో ఇప్పటి వరకు 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సిద్దిపేట సిపి శ్వేతరెడ్డి పేర్కొన్నారు. కేసులలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పరిశోధన చేసి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. టెక్నాలజీ ద్వారా మరియు సిసి కెమెరాల ద్వారా కేసులలో ఎవిడెన్స్ సేకరించి నిందితులను గుర్తించి వెనువెంటనే అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. గజ్వేల్ పట్టణంలో ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు వారి దయనందిన కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారని, శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తిలేదని, నిందితులు ఎంతటివారైనా వదిలిపెట్టే సమస్యే లేదని అన్నారు. పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా 500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు కేసులలో ఉన్న 17 మంది నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించడం జరిగిందన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



నిధుల మంజూరు జీవో కాపీతో పాటు పూల మొక్కను అందిస్తున్న మంత్రి హరీష్‌రావు

## మట్టి పాత్రల తయారీ పైలెట్ ప్రాజెక్టుకు రూ.2.20 కోట్ల నిధులు

**సిద్దిపేట రూరల్, జులై 6, ప్రభాతవార్త :** కుమ్మర్ల అభివృద్ధి కోసం రోజు రోజుకూ కనుమరుగైపోతున్న కుమ్మర వృత్తిని బతికించడానికి ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించడంలో భాగంగా రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా సిద్దిపేటలో మట్టి పాత్రల తయారీ కేంద్రాన్ని పైలెట్ ప్రాజెక్టులో ఎన్నుకొని రాష్ట్ర అర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు రూ. 2.20 కోట్ల నిధుల మంజూరు కాఫీని క్యాంపు కార్యాలయంలో అందించినట్లు కుమ్మర్ల సంఘం జిల్లా అధ్యక్షులు దరిపల్లి శ్రీను, పైలెట్ ప్రాజెక్టు ఇంచార్జి నెల్లుట్ల విజయ్‌లు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా అన్నింటికీ ప్రత్యామ్నాయంగా మట్టి పాత్రలను వినియోగించడంతో ఆరోగ్యంగా ఉంటారని కాలుష్యం కూడా లేకుండా ఉంటుందని మంత్రి అలోచన చేశారని తెలిపారు. అన్ని రకాల చాయి గ్లాస్ లు, వాటర్ గ్లాస్‌లు, ప్లేట్స్, బౌగొన్లు, ఇట్లో వినియోగించే అన్ని పాత్రలు, ఇంట్లో అలం కరణకు పెట్టుకునే చిన్న చిన్న బొమ్మలు మట్టిని ఉపయోగించి అధునికరమైన మిషన్లతో ఇక్క డ తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ పరిశ్రమతో సిద్దిపేట నియోజకవర్గంలోని కుమ్మర్ల కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. పరిశ్రమలో కుమ్మర్లకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సిద్దిపేట నుంచే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు మట్టి పాత్రలు అందజేసి మట్టి పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా సిద్దిపేట కుమ్మర్ల పైలెట్ ప్రాజెక్టు అని చాటి చెప్పేలా ఉండాలని మంత్రి హరీష్‌రావు సూచించినట్లు తెలిపారు. కుమ్మర్లకు దైర్యాన్ని ఇచ్చి కుమ్మర కుటుంబాలకు అర్థికంగా చేయూతనివ్వలన్న అలోచనతో సిద్దిపేట నియోజకవర్గ కుమ్మర్లకు గతంలో రెండు ఎకరాల స్థలాన్ని కెసిఅర్ నగర్‌లో కేటాయించారని గుర్తు చేశారు. దీంట్లో కుమ్మర్ల పైలెట్ ప్రాజెక్టును నిర్మించడానికి మంత్రి హరీష్‌రావు రూ. 2.20 కోట్ల నిధులు మంజూరు చేయించి జీవో కాపీని అందించారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావుకు వారు కుమ్మర్ల పక్షణ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కుమ్మర్ల సంఘం నాయకులు వర్కోల్ శ్రీనివాస్, గోవిందారం శ్రీనివాస్, మూడపల్లి భూమయ్య, నార్లపురం తిరుపతి, కట్కూరి రవీందర్,తరిగొప్పుల రామచంద్రం, శనిగరం అంజనేయులు, కొలిపాక సంపత్, కృష్ణమూర్తి, శాతరాశి రాజు, శ్రీశైలం, రాంమోహన్, బాలు,రాజు, కిష్టయ్య, మధు, నాంపల్లి కిషన్, గోవిందారం శ్రీను, దుంపలపల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన టిపిసిసి నేత నరోత్తం



బిఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న సిఎం కేసిఆర్, చిత్రంలో మంత్రి తన్నీరు హరీష్‌రావు

**జహీరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** టి పిసిసి సభ్యులు వై నరోత్తం కారెక్కారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సమక్షంలో అర్థిక మంత్రి తీన్నరు హరీష్‌రావు నేతృత్వంలో పార్టీలో చేరిన నరోత్తంను ముఖ్యమంత్రి కేసిఆర్ హైద్రాబాద్‌లోని ప్రగతి భవన్‌లో పార్టీ ఖండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. 2009లో తెలుగుదేశం పార్టీ బిఫాంపై నరోత్తం జహీరాబాద్ శాసన సభ నుంచి పోటీ చేసి మాజీ మంత్రి గీతారెడ్డి చేతిలో స్వల్ప ఓట్లతో పరాజయం పాలయ్యారు. 2014లో జరిగిన ఎన్నికల్లో మరో మారు తెలుగుదేశం పార్టీ మద్దతుతో పోటీ చేసి మూడవ స్థానంలో నిలిచారు. శాసన సభ ఎన్నికలు ముగిసాక నరోత్తం కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీకి సేవలు అందిస్తూ రాగా పార్టీ అధిష్టానం టి పిసిసి సభ్యులుగా నియమించింది. రానున్న శాసన సభ ఎన్నికల్లో మాజీ మంత్రి గీతారెడ్డి పోటీ చేసేందుకు ఉత్సహం చూపుతుండటంతో తనకు పోటీ చేసే అవకాశం సన్నగిల్లినట్లు గ్రహించి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## దేవిసింగ్‌కు అభినందనల వెల్లువ

**నర్సాపూర్, జులై 6, ప్రభాతవార్త:** జహీరాబాద్ సమీపంలోని నర్సాపూర్ తండాకు చెందిన విద్యార్థి దేవిసింగ్ నర్సాపూర్ అల్లూరి సీతారామారాజు గిరిజన గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నారు.ఈ పాఠశాలలో అధ్యాపకుల సూచనల మేరకు సాఫ్ట్ బాల్ క్రీడల్లో ఆసక్తిగల విద్యార్థి దేవిసింగ్ ఈమధ్య జపాన్ దేశంలోని కోచిలో జరిగిన అంతర్జాతీయ సాఫ్ట్‌బాల్ క్రీడల పోటీల్లో 4 వ స్థానంలో నిలిచాడు ఈసందర్భంగా విదేశాల్లో సాఫ్ట్‌బాల్ క్రీడల్లో 4 వ స్థానం పొందిన విద్యార్థిని దేవిసింగ్‌ను గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య తో పాటు అధ్యాపక బృందం నర్సాపూర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు.ఈ ర్యాలీ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాల నుండి బయిలు దేరి పట్టణంలోని నర్సాపూర్ బస్టాండ్ రోడ్డు మీదుగా నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయం వరకు సాగింది. అనంతరం నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు సాఫ్ట్ బాల్ అంతర్జాతీయ క్రీడల్లో 4 వ స్థానం నిలిచినందుకు దేవిసింగ్‌ను అభినందించి శాలూవాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు తో పాటు గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య,వైస్ ప్రిన్సిపాల్ చార్లెస్, లెక్చరర్‌లు వెంకటయ్య, సాయిలు. శివశంకర్‌గౌడ్, విద్యార్థి సంఘ నాయకులుశివాజీనాయక్ పాల్గొన్నారు.



సాఫ్ట్ బాల్ క్రీడలో రాణించిన విద్యార్థి దేవిసింగ్‌ను అభినందిస్తున్న నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు

## పోలీసు పహారాలో గజ్వేల్ పట్టణం

**గజ్వేల్, జులై 6 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిద్దిపేట సిపి ఎన్.శ్వేతరెడ్డి ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. గజ్వేల్ పట్టణంలోని ప్రధాన కూడళ్ళతో పాటు ప్రజ్ఞాపూర్ చౌరస్తా, ముట్రాజ్‌పల్లి రోడ్, పిడిచెడ్ రోడ్, ఇందిరాపార్కు చౌరస్తా, జాలిగామ చౌరస్తా, తూప్రాన్ చౌరస్తా, సంగాపూర్ చౌరస్తా తదితర ప్రాంతాలలో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి బందోబస్తు చేపట్టారు. గత మూడు రోజుల నుండి గజ్వేల్ పట్టణంలో సుమారు 500 మంది పోలీసు సిబ్బంది రాత్రింబవళ్ళు పనిచేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా గజ్వేల్ పట్టణంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకోవడంతో ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయడంతో రెండు రోజుల్లో గొడవ సద్దుమణిగింది. కాగా అడిషనల్ డిసిపిలు ఇద్దరు, ఏసీపీలు, డిఎస్పీలు 10 మంది, సిఐలు, ఆర్ఐలు 25, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు 52 మంది, పోలీస్ సిబ్బంది 411తో పాటు రాజన్న సిరిసిల్ల జోన్ డిఐజి కె.రమేష్‌నాయుడు, సిద్దిపేట సిపి శ్వేత పర్యవేక్షణలో బందోబస్తు చేపట్టారు.



పోలీసుల ముందస్తు బందోబస్తు



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా సుధాకర్‌కు నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

## కాంగ్రెస్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షుడిగా సుధాకర్

**రాయపోల్, జులై 6 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజక వర్గంలోని పలు మండలాలకు నూతనంగా అధ్యక్షులను నియమించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి నూతన అధ్యక్షులను నియమించారు. రాయపోల్ మండల అధ్యక్షుడిగా వడ్డేపల్లి గ్రామానికి చెందిన తప్పుతి సుధాకర్‌ను నియమించారు. అలాగే మండల కమిటీ ఉపాధ్యక్షులుగా దయాకర్‌రెడ్డి, కోశాధికారిగా తూర్పు స్వామి, ప్రధాన కార్యదర్శిగా ఉప్ప మల్లేశం, దుర్గారెడ్డి, సాజిద్‌లను నియమించి వారికి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి నియామక పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో రాయపోల్ మండల అధ్యక్షుడిగా నియమించినందుకు చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీని అన్నివిధాలా ముందుకు తీకుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి కనకయ్య, దయాకర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికలకు ముందే దళితబంధు ప్రతి దళితునికి చేరాలి

**-టిఎస్‌ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్‌మాదిగ**



మాట్లాడుతున్న పుర్ర ప్రభాకర్ మాదిగ

**కొల్చారం, జులై 6 ప్రభాతవార్త:** ఎస్సీలను పది సంవత్సరాల నుండి మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుతామని టీఎస్ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్‌మాదిగ అన్నారు. గురువారం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి, ప్రధాని ఎన్నికల సమయంలో లెక్కలేనన్ని హామీలు ఇస్తూ, తరువాత ఉత్తమాటలే అని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి తప్పిస్తూ ముఖ్యమంత్రి తొమ్మిది సంవత్సరాల నుండి ఎస్సీ కార్పొరేషన్ నిధులు కూడా లేవన్నారు. దళితబంధు పథకం పేరుతో ఎస్సీ ఉప కులాలను మోసం చేస్తున్న ఈ రెండు ప్రభుత్వాలు మాదిగల శక్తికి గురికాక తప్పదన్నారు. రాష్ట్రంలో ఒక కోటి మంది ఎస్సీలు ఉన్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి దళితబంధు పథకాన్ని ఎన్నికల కంటే ముందే ఇవ్వాలన్నారు. లేదంటే ఎస్సీ ఓట్లను వేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బంగారిగళ్ల దుర్గయ్య, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోషికె యోహాన్, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద లింగన్నగారి కిష్టయ్య, బాలయ్య, నాగయ్య, పుర్ర మల్లయ్య, చిన్నగారి ముర్తత్, దుర్గయ్య, యాదయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈటలను కలుసుకున్న కర్ణకంటి



రాజేందర్‌ను కలిసిన సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి

**హుస్నాబాద్ రూరల్, జులై 6, ప్రభాతవార్త :** బిఎపి ఎన్నికల ఎంపిక కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి అనుచరులతో కలిసి గురువారం ఆయన నివాసంలో కలుసుకుని గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు అందచేశారు. కార్యక్రమంలో బిజెవైఎం ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, మంజులక్క యువసేన సభ్యులు ఎగూరి రవిందర్‌రెడ్డి, సూదుల సురేష్, సురేందర్‌గౌడ్, దొడ్ల శ్రీధర్‌రెడ్డి, కవ్వ శ్రవణ్‌రెడ్డి, పొన్నాల అశోక్, మహేష్‌ముదిరాజ్, అజయ్, సందీప్, సాయి కుమార్, కళ్యాణ్, మహేష్, రాచకొండ అజయ్, సాయి, సన్నీ, అజయ్, రాజు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ దుబ్బాక, అక్బర్‌పేట భూంపల్లి మండలాల అధ్యక్షులుగా కొంగరి రవి, బాల్ నర్సగౌడ్

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జులై 6, ప్రభాతవార్త :** దుబ్బాక నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక అధ్యక్షుడిగా కొంగరి రవి, అక్బర్‌పేటభూంపల్లి మండల అధ్యక్షుడిగా అక్కపల్లి బాల్‌నర్సగౌడ్ ఎన్నిక కావడం జరిగింది. వీరికి కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి శాలువాతో సన్మానించి నియామక పత్రాన్ని పార్టీ కార్యాలయంలో గురువారం అందించారు. ఈ సందర్భంగా రెండు మండలాల అధ్యక్షులు మాట్లాడుతూ మా పై నమ్మకం పదవీ బాధ్యతలు అప్పగించిన టిపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. వచ్చె ఎన్నికలో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విధులు ఇక్కడ.. సమావేశం ఎక్కడ మంత్రిగారూ ..!

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేష్**

**హుస్నాబాద్, జులై 6 ప్రభాతవార్త :** వైద్యఆరోగ్యశాఖ పనితీరు ఇష్టారాజ్యంగా మారిపోయిందని ఇందుకు నిదర్శనమే గురువారం హుస్నాబాద్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆ శాఖ సమీక్షను స్వయంగా ఆ శాఖ మంత్రి హరీష్‌రావు నిర్వహించడం మరీ సిగ్గుచేటని ఈ సమావేశం తీరుపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై గడిపె మల్లేష్ గురువారం మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు వైద్యసేవలను అందించాల్సిన వైద్యసిబ్బందితో పాటు ప్రజల ఆరోగ్యాలకు సంబంధించిన సేవలతో పాటు అందుబాటులో ఉండాల్సిన వైద్యసిబ్బంది తమ పనిచేసేది ఒక చోటనైతే సమావేశానికి మరోచోటికి రావడం విడ్డూరమని ఆక్షేపణ వ్యక్తం చేశారు. హుస్నాబాద్ ప్రాంతంలోని అక్కన్నపేట, మీర్జాపూర్, రాంవరం గ్రామాల పరిధిలోని వైద్యసిబ్బంది డాక్టర్ నిఖిత, వినోద్, తులసి, పిహెచ్‌ఓ శబ్దప్రకాశ్, హెచ్‌ఇవో సంపత్, ఉల్లంగుల కనకయ్య, హెచ్‌వి ఎలగొండమ్మ, సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి ఇలా హుస్నాబాద్‌లోని తమ శాఖకు సంబంధంలేనిచోట పాల్గొని ఆశా కార్యకర్తలను కింద కూర్చుండబెట్టిమరీ కించపరిచేలా సమావేశం నిర్వహించిన తీరుపై తగిన విచారణ జరిపి చర్యలు చేపట్టాలని గడిపె మల్లేష్ డిమాండ్ చేశారు.



విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆశా కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి హరీష్‌రావు సమావేశం దృశ్యం

# పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సిఎం కెసిఆర్

**ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ రూరల్/మెదక్అర్బన్, జులై6 ప్రభాతవార్త:** హవేళిఘనపూర్ మండలం బూర్గుపల్లి గ్రామంలో నూతనంగా రూ. 20 లక్షలతో నిర్మించనున్న పల్లె దవాఖాన, రూ. 10 లక్షలతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాల నిర్మాణ పనులకు గురువారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం మెదక్ మండలం మల్కాపూర్ తండాలో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి, మల్కాపూర్ నుండి స్కూల్ తండాకు వెళ్లే దారిలో 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న బ్రిడ్జి పనులకు భూమిపూజ చేశారు. అలాగే 12 లక్షల వ్యయంతో నిర్మించిన వైకుంఠధామం, 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం.లావణ్యారెడ్డి, మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, పంచాయితీరాజ్ డీఈ పాండురంగారెడ్డి, హవేళిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మెదక్ మండల రైతుబంధు అధ్యక్షులు కిష్టయ్య, సర్పంచులు చెన్నాగౌడ్, యామిరెడ్డి, సరోజ మోహన్, శయోద రంజా, సుంకరి నర్సింలు, మాధవి రవి, ఎంపీటీసీలు అర్చన శ్రీనివాస్, శ్రీహరి, మెదక్ మార్కెట్ డైరెక్టర్ సాప సాయిలు, పీఆర్‌ఏఈ సల్మాన్, ఎంపీడీవోలు శ్రీరాం, ప్రశాంత్, నాయకులు బాలరాజు, సతీష్ రావు, మేకల సాయిలు, సిద్ధిరెడ్డి, భిక్షపతిరెడ్డి, నార్ల సాయిలు, శ్రీనివాస్, గట్టయ్య, రవి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు కనీసం వేతనం రూ. 16 వేలు చెల్లించాలి

**-సిఐటియూ జిల్లా కోశాధికారి నర్సమ్మ**

**మెదక్, జులై 6, ప్రభాతవార్త:** కౌడిపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చూస్తూ, కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి, వారికి నెలకు రూ. 16 వేల వేతనం చెల్లించాలని సిఐటియూ జిల్లా కోశాధికారి నర్సమ్మ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లి బస్టాండ్ ఎదురుగా గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక, సంఘాల జే.ఎ.సి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె పిలుపు వేరకు గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెకు దిగినారు. వీరికి సిఐటియూ మద్దతుగా సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కోశాధికారి నర్సమ్మ పంచాయతీ కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. పంచాయతీలో పనిచేసేవారికి జివోనం.60 ప్రకారం స్వీపర్లకు నెలకు రూ.15,600, పంప్ ఆపరేటర్లకు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు నెలకు రూ. 19,500 వేతనాలు చెల్లించే వరకు సమ్మెను విరమించేది లేదని ఆమె తెలిపారు. గ్రామపంచాయతీలో పనిచేసే ఉద్యోగస్తులకు శాఖలను కేటాయించి, వారిని గౌరవించాలని ఆమె కొరారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కౌడిపల్లి గ్రామపంచాతీ కార్మికులు, కారోబార్లు, డ్రైవర్లు శాంతియూతంగా సమ్మె చేశారు. ఈ కార్యక్రమంలో ఈమె తోపాటు కారోబార్లు భుజిరంపేట యేల్లం, పారిశుద్ధ్యపు కార్మికులు, స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌ను కలిసిన వాల్దాస్ మల్లేష్‌గౌడ్



ఈటల రాజేందర్‌ను కలిసిన వాల్దస్ మల్లేష్‌గౌడ్ తదితరులు

**నర్సాపూర్, జులై 6, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్‌గా నియమితులైన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను గురువారం ఆ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ కన్వీనర్ వాల్దస్ మల్లేష్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలూవా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నాగరాజు, బిజెవైఎం నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్‌యాదవ్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు బబ్బూరికృష్ణ, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో అఖిలాండ స్మరణలో హుస్నాబాద్ పద్మావతి భజనమండలి

**హుస్నాబాద్ టౌన్, జులై 6, ప్రభాతవార్త :** తిరుమల దేవస్థానం వారి పిలుపు మేరకు హుస్నాబాద్‌కు చెందిన పద్మావతి భజన మండలి సభ్యులు అఖిలాండ స్మరణలో పాల్గొని స్వామివారి కీర్తనలను ఆలపించి భక్తులను ముగ్ధులను చేశారు. కార్యక్రమంలో పద్మావతి భజన మండలి అధ్యక్షురాలు మాశెట్టి రాణి, దొడ్డి లక్ష్మి, కొత్తపల్లి సరిత, జ్యోతి, చంద్రకళ, కాపర్తి జయ, గడ్డం లక్ష్మి, వలవోజు పద్మ, శోభారాణి, రొడ్డ విజయ, గట్టు రమ, సావుల శోభ, కొత్తపల్లి మహేందర్, దొడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





అఖిలాండస్మరణలో పద్మావతి భజన మండలి



ఆలయ కమిటీ చైర్మన్ అశోక్‌గౌడ్‌కు విరాళాలను అందజేస్తున్న దాతలు

## అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి విరాళాలు అందజేసిన దాతలు

**నర్సాపూర్, జులై 6, ప్రభాతవార్త:** నర్సాపూర్ హైదరాబాద్ ప్రధాన రోడ్డు మార్గంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఅయ్యప్ప దేవాలయ నిర్మాణానికి దాతలు భారీ విరాళాలను అందజేశారు. శివ్వంపేట జడ్పిటీసి పబ్బ మహేష్‌గుప్త లక్షా 116 రూపాయిల విరాళం అందజేయగా నర్సాపూర్ పట్టణానికి చెందిన నీలి అంజయ్యగుప్త రూ. 51,116 విరాళాన్ని అందజేవారు. విరాళాలను అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ అశోక్‌గౌడతోపాటు పాలక మండలి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు పబ్బ మహేశ్‌గుప్త, నీలి అంజయ్యగుప్తలను ఆలయ కమిటీ సత్కరించింది. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, దేవాగౌడ్, రాములుగుప్త, శ్రీనివాస్‌గుప్త, నోముల మహేశ్‌గుప్త, వేణుచారి, రత్నాచారి తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**-కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్**

**గజ్వేల్, జులై 6 (ప్రభాతవార్త):** బిఆర్‌ఎస్ పార్టీపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ పేర్కొన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు మాత్రమే కాకుండా బీడీ కార్మికులకు, డయాలసిస్ పేషెంట్లకు, ఒంటరి మహిళలకు, కల్లుగీత, చేనేత కార్మికులందరికీ రూ.4వేల పెన్షన్ అందజేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజలు ఉన్నారని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టిన అక్కడి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. సిఎం కెసిఆర్ మాయమాటలు నమ్మే స్థితిలో నిరుద్యోగులు, యువకులు ఎవరూ లేరని, మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ఉచిత రేబిస్ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా పశువైద్యాధికారి విజయశేఖర్‌రెడ్డి**

**నర్సాపూర్, జులై 6, ప్రభాతవార్త:** పెంపుడు కుక్కల, పిల్లుల యజమానులు ఉచిత రేబిస్ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి విజయశేఖర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సాపూర్ పశువైద్యశాలలో గురువారం ఉచిత రేబిస్ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో 74 పెంపుడు కుక్కలకు టీకాలను ఇవ్వడం జరిగింది. అనంతరం విజయశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రేబిస్ టీకాల కార్యక్రమం రెండు రోజుల పాటు కొనసాగుతుంద న్నారు. ఈఅవకాశాన్ని యజమానులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో నర్సాపూర్ పశుసంవర్ధక శాఖ ఏడి జనరార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.





పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ టీకాల ఇస్తున్న పశు వైద్యాధికారులు



మాట్లాడుతున్న నారాయణ

## ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**-మెదక్ విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ నారాయణ**

**పెద్దశంకరంపేట, జులై 6 ప్రభాతవార్త:** ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆర్‌ఎస్‌ఎస్ మెదక్ విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ నారాయణ అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలోని తిరుమలపురం సంస్కార్ విద్యాలయంలో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పూజోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆషాడ శుద్ధ పౌర్ణమి సందర్భంగా వేద వ్యాసుని జయంతి పురస్కరించుకొని పది రోజుల పాటు గ్రామాలలో గురు పూజోత్సవ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గురువు ప్రాధాన్యతను హిందూ సంస్కృతిలో గురు పరంపర గురించి ఆయన వివరంగా చెప్పారు. ఆర్‌ఎస్‌ఎస్ కాషాయ ధ్వజాన్ని గురువుగా స్వీకరించి స్వయం సేవకులు గురు దక్షణను సమర్పిస్తారని వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, కమలాపూర్ ఎంపీటీసీ స్వప్నరాజేశ్వరరావు, ఆర్‌ఎస్‌ఎస్ బాధ్యులు జైహింద్‌రెడ్డి, సీతారామారావు, రవివర్మ, బీరప్ప, సర్వేశ్వర్, సతీష్‌గౌడ్, బండల శ్రావణ్, మధు, స్వయం సేవకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ ఎన్నికల స్టంట్



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు మొహమ్మద్ హఫీజ్ మొల్సాబ్

**మెదక్ మున్సిపాలిటీ, జులై 6 ప్రభాతవార్త:** మెడికల్ కాలేజీ అంశం ఎన్నికల స్టంట్ అని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ హఫీజ్ మొల్సాబ్ అన్నారు. గురువారం ఆయన మెదక్‌లో విలేకరులతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీ అంశంలో పదేళ్లుగా తాము పోరాటం చేయడంతో ప్రజాదారణ కోల్పోయిన ఎమ్మెల్యే ఎన్నికల వేళ ఇలాంటి ప్రకటన చేశారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ హయాంలో మెదక్ అభివృద్ధిలో వెనుకబడిపోయిందన్నారు. ఎమ్మెల్యేకి ఈ ప్రాంతం అభివృద్ధిపై మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. అన్నివిషయాల్లో సిద్ధిపేట నేతలదే పెత్తనం కొనసాగుతుందని మండిపడ్డారు. సిద్ధిపేటలో మెడికల్‌కాలేజీ భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. మెదక్‌లో ఇంకా మెడికల్ కాలేజీకి స్థలం కూడా కేటాయించలేదని ఎద్దేవా చేశారు.

## త్రిపుల్ ఐటీ విద్యార్థులకు అభినందన



త్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**కొండపాక, జులై 6, ప్రభాతవార్త :** కష్టపడి చదివి త్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన దుద్దెడ ఉన్నత పాఠశాల విద్యార్థులను సర్పంచ్ అరెపల్లి మహదేవ్, ఉపాధ్యాయులు అభినందించారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేసి, ఇటీవల్ల బడి బాట కార్యక్రమంలో 71 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. గత సంవత్సరం 10వ తరగతి చదివి భాసరలో త్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన పవణ్ కళ్యాణ్, అజయ్ కుమార్‌లను అభినందిస్తు శాలువాలు కప్పి, మెమెంటోలతో సన్మానించారు. ఈ సారి కూడా మంచి పలితాలు సాధించి ఆదర్శప్రాయంగా నిలువాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు, వివాహాలపై అవగాహన

**కొల్చారం, జులై 6 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో గురువారం విద్యార్థులకు బాలల హక్కులు, వివాహాలపై మండల సోషల్ మొబిలైజర్ సాలె సత్యనారాయణ అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాల వరకు ఉన్న బాల బాలికలు అందరూ ఉన్నత చదువులు చదవాలన్నారు. అప్పుటే మనం బాలల హక్కుల పొందిన వారం అవుతామన్నారు. బాలల రక్షణ కోసం, వారి భవిష్యత్తు కోసం జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, పాల్గొనే హక్కులు ఉన్నాయన్నారు. బాల్య వివాహాలను అరికడదామని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే బాల బాలికలకు బాల్య వివాహాల సమాచారం తెలిస్తే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం అనేది భావి భారత పిల్లల కోసమే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న గంజాయి, నిందితులను చూపుతున్న పోలీసులు

## గంజాయి నిలవ చేసిన ఇద్దరి అరెస్ట్

**-7 కిలోల గంజాయి స్వాధీనం**

**గజ్వేల్, జులై 6 (ప్రభాతవార్త):** గంజాయి నిల్వచేసి విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి ఇద్దరిని అరెస్ట్ చేయడంతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకున్న సంఘటన జగదేవ్‌పూర్ మండలంలో జరిగింది. గజ్వేల్ ఎక్సైజ్ సిఐ ఎం.బ్రహ్మానందరెడ్డి, ఎస్ఐ ఎ.శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం జగదేవ్‌పూర్ మండలం మునిగడప అమ్లెట్ గ్రామమైన గోపాల్‌పూర్‌లో అక్కరాజు భాస్కర్ ఇంట్లో గంజాయి ఉన్నట్లు సమాచారం రావడంతో జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి శ్రీనివాసమూర్తి ఆదేశాలమేరకు దాడులు నిర్వహించగా 7 కిలోల ఎండు గంజాయి లభ్యమైనట్లు పేర్కొన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకోవడంతోపాటు నిందితుడు భాస్కర్‌ను అతనికి సహకరిస్తున్న బంగ్లా వెంకటాపూర్‌కు చెందిన జాలి నగేష్‌ను అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించినట్లు పేర్కొన్నారు. తనిఖీలో హెడ్ కానిస్టేబుల్ నర్సింలు, కానిస్టేబుల్స్ బాబు, కరుణాకర్, మౌనిక, రేణుక, సిబ్బంది ఉన్నారు.

## బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

**కోహేడ, జులై 6, ప్రభాతవార్త :** బెజ్జంకి మండలం గుగ్గిళ్ల గ్రామానికి చెందిన బోలుగం నరేష్(38) అతను మండల కేంద్రమైన కోహేడకు పనిపై వచ్చారు. ఈ క్రమంలో తిరిగి తన స్వగ్రామానికి టిఎస్ 36ఎల్ 7515 నంబరుగల బైక్‌పై వెళ్తుండగా మండల పరిధిలోని కూరేళ్ల గ్రామ శివారులోని భారత్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ దాటిన తర్వాత బైక్ అదపు తప్పి కింద పడడంతో తలకు బలమైన గాయాలు తగిలినట్లు ఎస్ఐ తెలిపారు. దీంతో నరేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు వివరించారు. భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా వ్యాప్తంగా

# పంచాయతి కార్మికుల సమ్మె

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నంగునూర్‌లోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట మండలానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం నిరవధిక సమ్మెకు దిగారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు జెఎసి జిల్లా నాయకురాలు దేవులపల్లి బాల్‌నర్సవ్వ సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కార్మికులకు శ్రమకుతగ్గ వేతనం చెల్లించి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లానాయకులు దేవులపల్లి రాజమౌళి, మండల అధ్యక్షులు దేవులపల్లి మల్లయ్య,కార్యదర్శి చిట్యాల కనకయ్య, ముంద్రాతి మల్లయ్య, కనకయ్య, వెంకన్న, పిల్లి రవి, బలరాం, రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**

గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని మత్స్య కార్మిక సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి డిమాండ్ చేశారు. ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడల్‌లను రద్దు చేయాలన్నారు. పంచాయతీ కార్మికులకు అన్ని కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జెపిసి నాయకులు పర్శరాములు, సార్ల శ్రీనివాస్, సాయిలు, రాజలింగం, లక్ష్మయ్య, ఉప్పలవ్వ, మల్లేశం, యాదగిరి, నర్సింలు, పుష్ప, కళ తదితరులు పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో...**

గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా సీఐటీయూ అధ్వర్యంలో మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి మద్దెల అంజయ్య సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు, సిబ్బంది మోయ సురేందర్, వినోద్, మహేష్, నర్సింలు, పర్శరాములు, మైసయ్య, రాజయ్య, లక్ష్మీ, దుర్గమ్మ, గాలవ్వ తదితరులు పాల్గొన్నారు.



కొమురవెల్లిలో సమ్మెకు దిగిన పంచాయతీ కార్మికులు



మిరుదొడ్డిలో సమ్మె చేస్తున్న కార్మికులు



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## రూ.60లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**-3 గ్రామాల్లో పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ఝరాసంగం, జులై 6, ప్రభాతవార్త:** మండలంలోని బర్దీపూర్, కుప్పానగర్, గుంతమర్పల్లి గ్రామాల్లో 60లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేను గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిసిడి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మాజీ ఎంపిపి అధ్యక్షులు బొగ్గు సంగమేశ్వర్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రాచయ్య స్వామి, ప్రధాన కార్యదర్శి నర్సింలు పాటిల్, మాజీ అధ్యక్షులు విజేందర్‌రెడ్డి, యువత అధ్యక్షులు సంజీవ్, ఝరాసంగం పట్టణ అధ్య క్షులు ఎజాజ్ బాబా, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుభాష్‌రావు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, కేతికి ఆలయ మాజీ కమిటి చైర్మన్ నరసింహాగౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు సంతు పాటిల్, రాజు, కృష్ణ, సయ్యద్ మోహియొద్దిన్, పండరినాథ్, నర్సింలు, రాజు, లక్ష్మణ్ యాదవ్, బసవరాజ్, బాబా, ఇజ్రాయిల్ బాబి, రవి పాల్గొన్నారు.

## నేడు హద్నూర్‌లో ఉరడమ్మకు బోనాలు

**న్యాల్‌కల్, జులై 6, ప్రభాతవార్త:** ఈ నెల 7వ తారీఖున మండలంలోని హద్నూర్ గ్రామంలో గతేడాది పునర్‌నిర్మించిన ఉరడమ్మ ఆలయంలో (గ్రామ దేవత) బోనాలు సమర్పించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి బాధ్యులు పేర్కొన్నారు. గ్రామంలో 2022 జులై 1వ తారీఖు నుంచి 5 రోజుల పాటు ఉరడమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే. ఆలయం పునర్నిమించి ఏడాది పూర్తికావడం, ఆశాడ మాసం కొనసాగుతండటంతో అమ్మవారికి బోనాలు సమర్పించే పూజా కార్యక్రమాలు గ్రామస్థుల సహకారంతో నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉరడమ్మ బోనాలను పురష్కరించుకుని గ్రామాల నుంచి వలస వెళ్లిన వారు, అత్తారింటికి వెళ్లిన ఆడపడుచులు గ్రామానికి చేరుకోవడంతో గ్రామంలో సందడి నెలకొంది.

## చతుర్థి పూజలందుకున్న చందన లేపనుడు

**ఆలయాల్లో భక్తులకు అన్నదానం**

**న్యాల్‌కల్, జులై 6, ప్రభాతవార్త:** సంకష్టహార చతుర్థి పర్వదినాన్ని పురష్కరించుకుని గురువారం మండలంలోని సిద్దివినాయక, వరసిద్ది వినాయక ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. రేజింతల్ గ్రామ శివారులోని శ్రీ సిద్ది వినాయక, హద్నూర్, చీకుర్తి గ్రామాల్లోని శ్రీ వరసిద్ది వినాయక ఆలయాలకు ఆయా గ్రామాలతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సిద్దివినాయక, వరసిద్దివినాయక ఆలయాలకు జడ్పీటిసి సభ్యులు స్వప్న భాస్కర్, హద్నూర్ సొసైటీ డైరెక్టర్ యంఆర్ ప్రవీణ్‌కుమార్, ఆలయ కమిటి బాధ్యులు చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## నాగూర్-బిలో ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ

**కంగ్టి, జులై 6, ప్రభాతవార్త:** మండలంలోని నాగూర్(బి) గ్రామంలో హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు ఇంటింటికి 6 మొక్కలను గురువారం పంపిణి చేశారు. గ్రామంలోని పంచాయితీ ఆవరణలో గ్రామస్థులకు గ్రామ సర్పంచ్ రాజు పాటిల్ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి ఆనంద్ సింగ్ సమక్షంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్ నేతృత్వంలో గ్రామానికి 6 మొక్కల చొప్పున వివిధ రకాల మొక్కలను పంపిణి చేశారు. అందుకున్న మొక్కలను ఇంటి పరిసరాల్లో నాటుకుని చెట్లుగా ఎదిగేలా చర్యలు తీసుకోవాలని, మొక్కల పెంపకంతో కలిగే ప్రయోజనాలపై అధికారులు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సీసీ సంతోష్, మాజీ ఎంపిటిసి సభ్యులు చంద్రకాంత్, కంగ్టి మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు ఆలూర్ మహానంద, విఒ లీడర్ నాగమ్మ, రత్నమ్మ, విఒఏ రేఖ, ఆశ వర్కర్లు సంతోషి, జైశీల, అంగన్‌వాడి టీచర్, ఆయమ్మ అనిత, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 16న సామూహిక బోనాల ఉత్సవాలు



బోనాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు దృశ్యం

**సదాశివపేట, జులై 6, ప్రభాతవార్త:** ఈ నెల 16వ తారీఖున 8వ ఆశాడ మాస సామూహిక బోనాల ఉత్సవాలను పురష్కరించుకుని శుక్రవారం గోడ పత్రికను ఆవిష్కరించారు. బోనాల ఉత్సవాలకు తరలిరావాలని సంగారెడ్డి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బి మురళీధర్, ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్‌లు సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పులిమామిడి రాజుకు ఆహ్వాన పత్రికను అందచేశారు. సంఘం నాయకులు రామకృష్ణ, కొత్తాపూర్ శ్రీనివాస్, బోట్టు వెంకన్న, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఝరాసంగంలో పంచాయితీ కార్మికుల సమ్మె



పంచాయితీ కార్మికులు సమ్మె చేస్తున్న దృశ్యం

**ఝరాసంగం, జులై 6, ప్రభాతవార్త:** ఉద్యోగ భద్రత కల్పించేందుకు తమను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయితీ కార్మికులు శుక్రవారం సమ్మెకు దిగారు. ఈ సందర్బంగా సిఐటియు మండల అధ్యక్షులు చంద్రన్న మాట్లాడుతూ పంచాయితీ కార్మికులకు 11వ పిఆర్‌సిలో నిర్ణయించిన కనీస బేసిక్ వేనతం 19వేల రూపాయలను చెల్లించాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మల్టపర్పస్ వర్కర్ విధా నాన్ని రద్దు చేయాలన్నారు.ప్రభుత్వ సెలవు దినాలను కార్మాకులకు సైతం అమలు చేయాలన్నారు. పంచాయితీ కార్మికులు బిసంగన్న, గైబన్న, విజయ్, సుధీర్, లక్ష్మి, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

**స్టాక్‌లు ఫండ్స్‌లో పెట్టుబడికి దీర్ఘకాలికమే మేలు**

ప్రత్యక్షంగా స్టాక్‌లలో పెట్టుబడి సంక్లిష్టమైనదని షేర్లను దీర్ఘకాలికంగా ఉంచుకునే ఓపిక ఉంటే మంచి రాబడిని ఇస్తుందని అలిస్ బ్లూ వ్యవ స్థాపకుడు సీఈఓ సిద్ధవేలాయుధం పేర్కొన్నారు. కొత్త పార్ట్‌టైమ్ అన్వే స్టర్లు నేరుగా స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేయడం ఈక్విటీ ఫండ్స్ ద్వారా ఇన్వె స్ట్ చేయడం మధ్య నలిగిపోతున్నారని అన్నారు. వ్యక్తిగత దీర్ఘకాలిక పెట్టుబడిదారులు పెద్దమొత్తంలో సంపదను పోగుచేసు కోవడం నిజమే అయినప్పటికీ ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.



బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి, జులై 6, ప్రభాతవార్త:** బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురష్కరిం చుకుని శుక్రవారం పట్టణంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు నివాళులు అర్పించారు. పార్టీ నాయకులతో విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మ న్ పెంటారెడ్డి, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియొద్దిన్, నాయకులు రాజేందర్, రామచందర్, రత్నం, ఇజ్రాయిల్ బాబి, వరాలు, సామేల్, ఆనంద్, సంజీవ్, మోసెస్, బండి మోహన్, లక్ష్మయ్య, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మోతిమాతను దర్శించుకున్న ఎర్రోళ్ల శ్రీనివాస్

**సంగారెడ్డి, జులై 6, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ఉప్పరపల్లి తండాలో కొలువై ఉంది నిత్య పూజలం దుకుంటున్న మోతి మాత ఆలయాన్ని టిఎస్‌ఎంఎస్ ఐడిసి చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను తంగా వాసులు ఘనంగా స్వాగతం పలుకగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముగుడంపల్లి జడ్పీటిసి సభ్యులు పట్లోళ్ల అరుణ విజయ మోహన్‌రెడ్డి కిషన్ పవార్, సర్పంచ్‌లు శంకర్ నాయక్, గోపాల్‌బానోత్, ఈశ్వర్‌రెడ్డి, బాలరాజు, శేఖర్, రామ్‌శెట్టి, రూప్ సింగ్ రాథోడ్, ఉమేష్ లాల్ రాథోడ్, సంజీవ్ రాథోడ్, కిర్ చవాన్, దేవరాజ్, లింబాద్రి, చందర్ పవార్, జాను, ధర్మ్ నాయక్, కేష్ కిషన్ రాథోడ్, తండా వాసులు రూప్ సింగ్, బిఎస్ ఎన్ఎల్ అర్జున్ చౌహాన్, తుల్ సిరన్, చంద్రు, సంజీవ్ కుమార్, మధు చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

## గంగ్వార్‌లో డిడిఎస్ చిరుధాన్యాల దుకాణం

**న్యాల్‌కల్, జులై 6, ప్రభాతవార్త:** దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డిడిఎస్) ఆధ్వర్యంలో మండలంలోని గంగ్వార్ (జహీరాబాద్-బీదర్ రోడ్డు) చౌర స్తాలో శుక్రవారం చిరుధాన్యాల దుకాణాన్ని ఎంపిపి అధ్యక్షురాలు అంజ మ్మ ప్రారంభించారు. గంగ్వార్‌లో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల దుకా ణంలో ప్రజలకు కొర్ర బియ్యం, సజ్జలు, సామ బియ్యం, పచ్చజొన్నలు, తైదలు, యవ్వ బియ్యం, యవ్వ రవ్వ, తైద పిండి, జొన్న పిండి, ఆరికే బియ్యం, ఊదలు, బెల్లం, కుసుమ నూనె, తదితర చిరుధాన్యాలు సరస మైన ధరలోనే అందుబాటులో ఉంటాయని డిడిఎస్ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. మండల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని గంగ్వార్‌లో చిరుధాన్యాల దుకాణాన్ని ప్రారంబించడం ఆనందంగా ఉందని, దుకాణాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో బసంత్‌పూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త లక్ష్మణ్, డిడిఎస్ సంఘం దుకాణం కమిటి సభ్యులు శాంతమ్మ, కమలమ్మ, డిడి ఎస్ సిబ్బంది బాలయ్య, మంజుల, మాణిక్యం, విజయలక్ష్మి, చిన్న నర్స మ్మ, ప్రసాద్, పూలమ్మ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చిన్నశంకరంపేట, జూలై 6, ప్రభాతవార్త:** నేడు చిన్నశంకరంపేటలో విద్యుత్తు ఉప కేంద్రంలో మరమ్మత్తుల నేపథ్యంలో విద్యుతునత సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్తు శాఖ ఏఈ సతీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పారిశ్రామిక వాడ, చిన్నశంరంపేటతో పాటు కుర్మపల్లి, కామారం చందం పేట, రుద్రారం, తదితర గ్రామాలలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాలను నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## అమ్మవారికి బోనం సమర్పించిన రోహిత్

**చిన్నశంకరంపేట, జూలై 6, ప్రభాతవార్త:** ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని మైనంపల్లి సోషల్ సర్విస్ ఆర్గనైజింగ్ చైర్మన్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం మండల పరిధి మిర్జాపల్లిలో గ్రామ దేవత పోచమ్మకు బోనం సమర్పించారు. అనంతరం చందాపూర్‌కు చెందిన సాయి ప్రసాద్ కొన్ని సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి రెండు కాళ్లు విరిగి మంచానికే పరిమితం అయ్యాడు. అతనికి కార్పోరేట్ వైద్యంతో పాటు ఇళ్లు నిర్మించి ఇస్తానని హామి ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన నర్సింలు కుటుంబానికి 5వేల థ్ధిక సహాయాన్ని అందించారు. మల్లుపల్లిలోని నర్సరిలో, దర్పల్లిలో బోరు బావిపనులకు కొబ్బరికాయ కొట్టారు. మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రతి ఒక్కరికి సహయం చేయాలన్నదే తన లక్ష్యం అని బాధితులకు అండగా ఉంటానని రోహిత్ తెలిపారు. కార్యక్రమంలో గంగా నరెందర్, అరుణ, రంగారావు, సత్యనారాయణ, గణేష్, అంజయ్య, ప్రభాకర్, రాజిరెడ్డి, జీవన్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల నియామకం

**రామాయంపేట, జూలై 6, ప్రభాతవార్త:**

రామాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవసారి కాట్రియాల గ్రామానికి చెందిన శ్యాము రెడ్డి ఎన్నికయ్యారు. లాగే మరోసారి రామాయంపేట మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చింతల యాదగిరి ఎన్నికయ్యారు. వీరిద్దరిని టిపీసీసీ అధ్యక్షుడు రెవంత్‌రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైనవారు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, పల్లె రాంచందర్‌గౌడ్‌తో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కరెంట్ షాక్‌తో రైతు మృతి

**రామాయంపేట, జూలై 6, ప్రభాతవార్త:** ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంట్ వైర్లను సరి చేస్తుండగా షాక్ తగలడంతో ప్రమాదవశాత్తు రైతు మృతి చెందిన సంఘటన రామాయంపేట మండలం ఝాన్సిలింగాపూర్‌లో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... రామాయంపేట మండలం ఝాన్సిలింగాపూర్ గ్రామానికి చెందిన నల్ల దుర్గయ్య (65), మద్యాహ్నం గ్రామ శివారులోని ఎర్ర కుంట చెరువు కట్ట వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి వైర్లను సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు షాక్ తగలడంతో మరణించినట్లు ఎస్ఐ రంజిత్ తెలిపారు. ఈ విషయంపై మృతుని కొడుకు నల్ల సిద్దిరాములు ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దోశ విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ

**కొవడలితో దాడి ..ఇద్దరికి గాయాలు : కేసు నమోదు**

**రామాయంపేట, జూలై 6, ప్రభాతవార్త:** హోటల్కు వెళ్లిన ఒక యువకుడు దోశ ఇవ్వాలని అడుగగా పిండి అయిపోవడంతో దోశ లేదని చెప్పిన పాపానికి ఆ వ్యక్తి కొడవలితో కొట్టగా వారికి గాయాలైనట్లు ఎస్ఐ రంజిత్ కుమార్ తెలిపారు. రామాయంపేట పట్టణానికి చెందిన వీరమని అను ఆమె తన టిఫిన్ సెంటర్ నడుపుతుండగా గురువారం ఉదయం రామాయంపేట పట్టణానికి చెందిన స్వామి అక్కడికి వెళ్లి దోశ ఇవ్వమని అడిగాడు. అందుకు ఆమె దోశ పిండి అయిపోందని చెప్పగా నువ్వు నాకు ఎప్పుడు దోశ ఇవ్వడం లేదని, అందరికి మాత్రం ఇస్తున్నావని అంటూ గొడవకు దిగాడు. కొద్దిసేపటి తరువాత కొడవలిని తీసుకొని వచ్చి ఆమె కుమారుడిని కోట్టగా ఇద్దరికి గాయాలయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వంద రోజుల దాటిన దీక్షలపై స్పందించరా?

**రామాయంపేట, జూలై 6, ప్రభాతవార్త:** రామాయంపేట రెవెన్యూ డివిజన్‌పై వందరోజుల పాటు దీక్ష చేపడుతున్నప్పటికి స్పందిచకపోవడం శోచనీయం అని పలువురు నాయకులు విమర్శించారు. రామాయంపేటను డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేస్తున్న రిలే నిరహార దీక్షలు గురువారం నాటికి 102 రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ 100 రోజులు దాటుతున్న ప్రభుత్వం కానీ, స్థానిక నాయకులు కానీ పట్టించుకోకపోవడం బాధకరం అని వారు అన్నారు. ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్యే స్పందించి రెవెన్యూ డివిజన్ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తిసుకెళ్లి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. లేని పక్షంలో రామాయంపేటలోని పురవీధుల గుండా స్థానిక నాయకులను కానీ ఎమ్మెల్యేను కాని తిరగనివ్వమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు పాల్గోన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి : సర్పంచ్

**బెజ్జంకి, జూలై 6, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ అరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని గుగ్గిళ్ల గ్రామ సర్పంచ్ సీతలక్ష్మీ అన్నారు. గురువారం మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అమె ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో సరైన సమయానికి అహారం తీసుకోకపోవడం చిన్న వయస్సులోనే గుండె నొప్పి, బీపీ, షుగర్ వంటి ఎన్నో రుగ్మతులతో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు అరోగ్యంపట్ల శ్రద్ధ వహిస్తూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో ఉచిత మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన బాలవికాస స్వచ ్ఛంద సేవా సంస్థకు అమె కృతజ ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతి, పీఎసీఎస్ డైరెక్టర్ సీత భూమయ్య, బాల వికాస మండల కో-అర్డినేటర్ సుజాత, వీ.సుజాత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మూడు పాడి గేదెలు మృతి



మృతి చెందిన పాడిగేదెలతో మల్లయ్య

**సిద్దిపేట రూరల్, జూలై 6, ప్రభాతవార్త :**

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల గ్రామంలోని గాంధీనగర్‌లో విద్యుత్ షాక్ తగలడంతో గురువారం మూడు పాడి గేదెలు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. బర్ల మల్లయ్య అనే వ్యక్తి చెందిన పాడి గేదెలు తన వ్యవసాయ బావి సమీపంలో పచ్చి గడ్డి మేస్తూ పక్కనే ఉన్న కుంటలోకి నీళ్లు తాగడానికి వెళ్లినట్లు తెలిపారు. కుంట పక్కనే విద్యుత్ స్తంభం ఉండడంతో అక్కడి సపోర్ట్ వైర్‌కు పాడి గేదెలు తాకడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పాడి గేదెల విలువ సుమారు రూ. 2 లక్షలు ఉంటుందన్నారు. ప్రభుత్వం పాడి రైతును అదుకోవాలని సర్పంచ్ రేణుక శ్రీనివాస్, ఎంపిటిసి మమతా యాదగిరిలు కోరారు.

## దీకొండ మైసమ్మ దేవాలయ వార్షికోత్సవ ఉత్సవాలు



ముస్తాబైన అమ్మవారి ఆలయం

**సిద్దిపేట రూరల్, జూలై 6, ప్రభాతవార్త :**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మోహిన్‌పుర దీకొండ మైసమ్మ దేవాలయం 11వ వార్షికోత్స ఉత్సవాలు ఈనెల 14 నుంచి 16 వరకు నిర్వహించడం జరుగుతుందని దీకొండ మైసమ్మ దేవస్థాన అలయ కమిటీ ఉత్సవాల నిర్వహకులు గురువారం తెలిపారు. వార్షికోత్స ఉత్సవాలలో భాగంగా మూడు రోజుల పాటు బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈనెల 14న ఉదయం 8 గంటలకు అఖండ దీపారాధన, అమ్మవారికి అభిషేకం, నవగ్రహ పూజామంటపారధన, తీర్థ ప్రసాద వితరణ, 11 గంటలకు గ్రామ దేవతలు ముత్యాలమ్మ, ఎల్లమ్మ, నల్ల పోచమ్మ, మాంకాలమ్మతో పాటు పట్టణంలోని అన్ని గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 15న ఉదయం 6 గంటలకు అవాహిత సర్వమంటప పూజలు, 9 గంటలకు గణపతి హోమం, మహాపూర్ణహుతి, మహనివేదన, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, 11 గ ంటలకు అమ్మవారి అభిషేకం, మధ్యాహ్నా ం 2 గంటలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 5 గంటలకు అమ్మవారి మైలలు తీయుట, బియ్యం సుంకించుట శాకాంభరి రూపంలో అమ్మవారి దర్శన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 16న ఉదయం 10.30కి పట్నాలు తీసి బోనాల కార్యక్రమం నిర్వహించడం జరగుతుందన్నారు. మధ్యాహ్నం 1 గంటకు గావు పట్టు తదితర కార ్యక్రమాలతో బోనాల ఉత్సవ కార్యక్రమం ముగిస్తుందన్నారు. అమ్మవారి 11వ వార్షికోత్సవాలలో భాగంగా మూడు రోజుల పాటు నిర్వహించే బోనాల ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండో సారి అక్కం స్వామి నియామకం



నియామకం పత్రాన్ని అందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

**తొగుట, జూలై 6, ప్రభాతవార్త :** దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రడెడ్డి చేతుల మీదుగా తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండవ సారి అక్కం స్వామి నియామకం ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా అక్కం సా ్వమి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి చేయూత అందించాలి

**సదాశివపేట, జులై 6, ప్రభాతవార్త:** మండలంలోని సూరారం గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని ఆలయ కమిటి బాధ్యులు బిఆర్‌ఎస్ నాయకులు ఆత్మకూరు నాగేష్‌కు శుక్రవారం వినతి చేశారు. పట్టణంలోని ఆత్మకూరు నాగేష్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆలయ కమిటి బాధ్యులు కలుసుకుని సహకారం అందించాలని వేడుకోగా సానుకూలంగా స్పందించినట్లు ఆలయ కమిటి బాధ్యులు వివరించారు.




ఆత్మకూర్ నాగేశ్ కలిసిన ఆలయ కమిటి బాధ్యులు



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు

**ఝరాసంగం, జులై 6, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురష్కరించుకుని శుక్రవారం బాబు జగ్జీవన్‌రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో యువత, అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా బాబు జగ్జీవన్‌రామ్ చేసిన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సుజాత, ఝరాసంగం ఎంపిటిసి సభ్యులు సంతోష్ పాటిల్, పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షులు ఎజాజ్ బాబా, కవి పెద్దగొల్ల నారాయాణ, నాయకులు చింతల గట్టు శివరాజ్, పాండు ముదిరాజ్, దేవపుత్ర రాజ్‌కుమార్, బాల్‌రాజ్, మధేరీ శామ్యూల్, బ్యాంక్ మిత్ర సంజీవ్, సిఆర్‌పి చిరంజీవి పాల్గొన్నారు.

## న్యాల్‌కల్‌లో ముగిసిన సప్తహా భజనలు



రామలింగేశ్వర పల్లకి సేవను ఊరేగిస్తున్న భక్తుల దృశ్యం

**న్యాల్‌కల్, జులై 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని శ్రీ రామలింగేశ్వర ఆలయ ఆవరణలో గత వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న సప్తహా భజన (రౌండ్ ద క్లాక్‌గా భజనలు) కార్యక్రమం గురువారంతో ఘనంగా ముగిసాయి. సప్తహా భజన ముగింపును పురష్కరించిన రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అందంగా అలంకరించిన పల్లకిలో రామలింగేశ్వర ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించుకుని ఆలయం నుంచి గ్రామంలోని పురవీధుల గుండా భజనలు చేస్తూ, కీర్తనలు ఆలపిస్తూ ఊరేగించారు. గ్రామంలో పల్లకి ఊరేగింపు చూపరులను ఆకట్టుకుంది. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) ఏర్పాటు చేశారు.

## నిరుపేదలకు అండగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం

**బసంత్‌పూర్ వాసికి 60వేల ఎల్‌ఓసి అందించిన ఎమ్మెల్యే**

**న్యాల్‌కల్, జులై 6, ప్రభాతవార్త:** నిరుపేదల ఆరోగ్యానికి బిఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా ఉంటోందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని బసంత్‌పూర్ గ్రామానికి చెందిన ఎ కమాల్‌రెడ్డి అనారోగ్యంతో అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 60వేల రూపాయలను మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో ఆత్మకమటి చైర్మన్ పెంటారెడ్డి, బిఆర్‌ఎస్ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియొద్దిన్, బసంత్‌పూర్ సర్పంచ్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

### నాగల్‌గిద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా మాణిక్‌రావు పాటిల్

**నాగల్‌గిద్ద, జులై 6, ప్రభాతవార్త:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మాణిక్‌రావు పాటిల్‌ను పార్టీ అధిష్టానం నియమించింది. గత పర్యాయం సైతం మాణిక్‌రావు పాటిల్ పార్టీ మండల అధ్యక్షులుగా సేవలు అందించారు. పార్టీకి మాణిక్‌రావు పాటిల్ అందిస్తున్న సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం మరో మారు మాణిక్‌రావు పాటిల్‌కు బాధ్యతలు అప్పగించారు. తనపై నమ్మకంతో పార్టీ మండల బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందని, పార్టీ అభ్యున్నతే లక్ష్యంగా పార్టీకి సేవలు అందిస్తామని మాణిక్‌రావు పాటిల్ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాణిక్‌రావు పాటిల్ కృతజ్ఞతలు తెలిపారు. మాణిక్‌రావు పాటిల్‌కు రెండవ మారు పార్టీ మండల బాధ్యతలు అప్పగించడంతో మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

### మనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా సుభాష్‌పాటిల్

**మనూర్, జులై 6, ప్రభాతవార్త:** మనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుభాష్‌పాటిల్‌ను నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గత పర్యాయం సైతం సుభాష్‌పాటిల్ పార్టీకి సేవలు అందించారు. రెండవ మారు సుభాష్ పాటిల్‌కు అవకాశం కల్పించడంతో మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సుభాష్‌పాటిల్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రెండవ మారు తనను మండల అధ్యక్షులుగా నియమించిన టి పిసిసి అధ్యక్షులు ఎనముల రేవంత్‌రెడ్డి, సహ కరించిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి, టి పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, టి పిసిసి ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంజీవరెడ్డి, నాయకులు నగేష్ శెట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్, పిసిసి సభ్యులు కె శ్రీనివాస్‌లకు సుభాష్‌పాటిల్ కృతజ్ఞతలు తెలిపారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ

**అల్లాదుర్గం, జూలై6 ప్రభాతవార్త:** అల్లాదుర్గం మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ శుక్రు బాయ్ కుమార్తె వివాహం ముస్లాపూర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా విచ్చేశారు. ఆయన వెంట అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, ఆందోల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్, స్థానిక ఎంపీటీసీ విఠల్‌రెడ్డి, సర్పంచి దుర్గారెడ్డి, ఎంపీటీసీ దుర్గన్న, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల కిషన్, విశ్వేశ్వర్, మధు, సురేష్ సేట్, నర్సింలు, సదానందం, బేతయ్య, నాగరాజు, యాదయ్య, వెంకట్, అభిలాష్‌రెడ్డి, రోషన్, జైపాల్, వెంకటేశం, సీనియర్ నాయకులు హాజరయ్యారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొండపాక, జూలై 6, ప్రభాతవార్త :** కొండపాక గ్రామానికి చెందిన బైరోజు ఉప్పలయ్య చారి గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్ గ్రెటర్ హైదరాబాద్ జాగృతి అధ్యక్షుడు అనంతుల ప్రశాంత్ మృతుని కుటుంబ సభ్యులకు రూ॥ 10 వేలను ఆర్థిక సహాయంగా స్థానిక నాయకులచే అందించారు. అదే విధంగా డిసిసిబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి సైతం ఆర్థిక సహాయన్ని అందించారు. సర్పంచ్ చిట్టి మాధురి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**బీ2బీ ఉత్పత్తి పర్యావరణ వ్యవస్థలోకి ప్రవేశపెట్టిన మిస్టర్ మిల్క్ మ్యాన్**

బారతదేశంలో ప్రముఖ సాస్ ప్లాట్‌ఫారమ్ మిస్టర్ మిల్క్ మ్యాన్‌కస్టమర్ సబ్స్క్రిప్షన్లు, డెలివరీలతో డెయిరీలు పాలబ్రాండ్లకు తోడ్ప డటంతో పాటుగా వ్యవసాయం ఆహారం పానీయాల విభాగాలకోసం తమ వినూత్నమైన సమగ్రమైన ప్లాట్‌ఫారమ్ డి స్ట్రిబ్యూషన్ మేనేజ్మెంట్ సొల్యూషన్‌ను ప్రారంభించడం ద్వారా బిబిరంగంలోకి ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా మిస్టర్ మిల్క్ మ్యాన్ సీఈవో సహ వ్యవస్థాపకుడు సమర్థ్ సెటియా మాట్లాడుతూ వ్యాపారాలకోసం ఒక విప్లవాత్మక సరఫరా పంపిణీ నిర్వహణ వ్యవస్థ డీఎంఎస్ అన్నారు.